క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ : పీఆర్‌టీయూ డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యుల అభ్యర్థన మేరకు సంఘం భవనానికి రూ. 20 లక్షల అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి, బసిరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పాండయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు తండ్రి పాండయ్య దశ దిన కర్మకు ఆదివారం బీజేపీ నాయకులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, నూకల నరసింహారెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కూతురు లక్ష్మారెడ్డి, బండారు ప్రసాద్, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టూటౌన్ : ఉచిత వైద్యశిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రిభువనగిరి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ధనుంజయ్య అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియంలో తులసి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వైద్యపరీక్షలు చేశారు. శిబిరానికి 50 మంది రాగా వారికి డాక్టర్ మాలె సంతోష్‌రెడ్డి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. స్టేడియం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొమ్మపాల గిరిబాబు, షేక్ రహీం, మద్ది కర్ణాకర్, షరీఫ్, ప్రణీత్, మధు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : మండలంలోని చెన్నుగూడెంలో జెట్టి రామయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని పిల్లి రామరాజు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాగరాజు, మల్లేష్, ప్రవీణ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

స్నేహితుడికి చేయూత



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల : తమతోటి కలిసి చదువుకున్న స్నేహితుడు అనారోగ్యంపాలై ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకున్న తోటి పూర్వ విద్యార్థులు ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో 1995–96 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సీ చదువుకున్న గుంటోజు యాదగిరి అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అతడికి పది వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుమూడు వెంకటాద్రి, అమరోజు దయానంద్, గుంటోజు శ్రీనివాసచారి, జి.వెంకన్న, జె.జ్యోతి, ధనలక్ష్మి, ఉమా, మాధవి, జ్యోతి, ప్రభ, పద్మ, జులేఖబేగం పాల్గొన్నారు.

నేడు పెయింటింగ్ పోటీలు

రామగిరి(నల్లగొండ) : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నల్లగొండలోని కేంద్రీయ విద్యాలయంలో సోమవారం విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మిన్నీ ముల్లత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు విద్యార్థుల్లో పరీక్షలపై భయాందోళన తొలగించి, వారిలో ధైర్యాన్ని నింపి ఎగ్జామ్ వారియర్‌గా తయారు చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. పట్టణంలోని సీబీఎస్ఈ పాఠశాలలు, కేశరాజుపల్లి ప్రభుత్వ హైస్కూల్ నుంచి ప్రతి పాఠశాల నుంచి 10 మంది విద్యార్థుల చొప్పున మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొన్నవారిలో ఐదు ఉత్తమ ఎంట్రీలకు స్వాతంత్ర్య సమరయోధుల పుస్తకాలు, సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు.

రైతులకు శిక్షణ

మర్రిగూడ : గో సంబంధిత ఉత్పత్తులతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని గ్రామ భారతి కార్యదర్శి ఎం.సూర్యకళ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గో సంబంధిత ఉత్పత్తులపై రైతులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ భారతి సభ్యులు మాట్లాడుతూ గోమయ హోమయాగ అగ్నిహోత్రాల తయారీ, సబ్బులు, దంత చూర్ణం, హవనకుండీలు, దీప ప్రమిదలు, విగ్రహాలు, ఫ్లోర్ క్లీనర్, సహజ రంగుల తయారీలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. భద్రుక కళాశాల ప్రొఫెసర్ అల్లాడి మంజుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పలుస కరుణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు !



చీకటిగూడెం బస్‌షెల్టర్ ఎదుట నిలిపిన లారీలు



కొర్లపహాడ్‌లో బస్‌షెల్టర్ ముందు ఆరబోసిన ధాన్యం రాశులు(ఫైల్)

- హైవేపైనే నిలుపుతున్న బస్సులు
- ఎండలో ప్రయాణికుల నిరీక్షణ

కేతేపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో 65వ నంబర్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్ల వద్ద బస్సులు నిలపకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో బస్సుల కోసం రోడ్డుపై ఎండలో నిరీక్షిస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తయిన తర్వాత కేతేపల్లి, కొర్లపహాడ్, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల్లో బస్‌షెల్టర్లు నిర్మించారు. బస్‌షెల్టర్ల వద్ద బస్సులు నిలిపినపుడు జాతీయ రహదారిపై వెళ్లే ఇతర వాహనాలకు ఆటంకం కలుగకుండా బస్‌షెల్టర్ల ముందు బస్‌బేలు సైతం ఏర్పాటు చేశారు. అయితే ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బస్‌బేలలోకి బస్సులు, ఆటోలు వెళ్లకుండా డ్రైవర్లు నేరుగా రోడ్డుపైనే నిలుపుతున్నారు. దీంతో బస్సుల కోసం వేచి చూసే వాళ్లు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలబడుతున్నారు. చీకటిగూడెం, కొర్లపహాడ్ గ్రామాల్లో బస్‌షెల్టర్లు నిరుపయోగంగా ఉండడంతో రైతులు ధాన్యం ఆరబోసేందుకు కళ్లాలుగా ఉపయోగించుకుంటున్నారు. ఇక మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపులా గ్రామం ఒక చివర నుంచి మరో చివర వరకు నిర్మించిన సర్వీసు రోడ్లపై బస్‌షెల్టర్లు ఏర్పాటు చేశారు. సర్వీసు రోడ్డుపై ఉన్న బస్‌షెల్టర్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకుని బస్సులను హైవేపైకి మళ్లించాలి. ఆటోలు, ఆర్టీసీ బస్సులను సర్వీసు రోడ్లపైకి రాకుండా డ్రైవర్లు నేరుగా హైవేపైనే నిలుపుతున్నారు.

ఇబ్బందుల్లో ప్రయాణికులు

బస్‌షెల్టర్ల వద్ద బస్సులు నిలపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు గంటల తరబడి ఎండలో ఎండుతూ, వర్షానికి తడుస్తూ రోడ్డుపైనే నిరీక్షిస్తుండడంతో అస్వస్థకు గురవుతున్నారు. హైవేపై వాహనాల రద్దీ కారణంగా బస్సుల కోసం వేచి ఉండేవారు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. బస్‌షెల్టర్లు నిరుపయోగంగా ఉండడంతో అవి మాసం విక్రయదారులకు, తాగుబోతులకు, భిక్షగాళ్లకు అడ్డాగా మారాయి. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు స్పందించి బస్సులను బస్‌షెల్టర్ల వద్దనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బస్‌షెల్టర్లు నిరుపయోగంగా ఉన్నాయి



బస్సులు బస్‌బేలోకి రాకపోవడం వల్ల ప్రయాణికులు గంటల తరబడి ఎండలో నిలబడాల్సి వస్తోంది. రోడ్డుపైనే ఉండాల్సి రావడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బస్సులు నిలపకపోవడంతో సర్వీస్ రోడ్ల మీద ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు, బస్‌బేలు నిరుపయోగంగా మారాయి.

–మాదగోని లక్ష్మణ్, కొర్లపహాడ్

విద్యార్థులు ఎండలో నిలబడుతున్నారు



కేతేపల్లిలోని పాఠశాలల్లో చదువుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజు విద్యార్థులు వస్తుంటారు. బస్‌షెల్టర్ వద్దకు బస్సులు రాకపోవడంతో ఇళ్లకు వెళ్లేటపప్పుడు విద్యార్థులు రోడ్డు వెంట ఎండలోనే నిలబడుతున్నారు. బస్‌షెల్టర్ వద్ద బస్సులు నిలిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–ఎం.పున్నయ్య, కేతేపల్లి

అనాథ పిల్లల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి



నల్లగొండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మర్రిగూడ : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో అనాథ పిల్లల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని కోరుతూ మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనాథ పిల్లల సంక్షేమం, సంరక్షణ చర్యలు తీసుకుంటామని గతంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనాథ పిల్లలకు స్మార్ట్ కార్డులు, రెసిడెన్షియల్ గురుకులాల్లో విద్యబోధన అందించాలని కోరారు. అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు తేవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎంఎస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కూరుపాటి కమలమ్మ, వెంకన్న, లింగస్వామి, బొజ్జ ఉపేందర్, నవీన్, లక్ష్మణ్ ఉన్నారు.

మర్రిగూడ : సీఎం కేసీఆర్ అనాథలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఆదివారం కుదభాక్షపల్లిలో మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమిరె స్వామి మాట్లాడుతూ అనాథలకు జిల్లాలో ప్రత్యేక గురుకుల ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనాథలకు 5శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం, ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్, తిరుమలేష్, జీడిమెట్ల రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్, విజయభాస్కర్, బుషిపాక రణవీర్, కురంపల్లి అశోక్, దుబ్బ సంజీవ, యాచారం వెంకటేష్, వనమాల మధు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేత

చిట్యాల : సీఎం ఇచ్చిన హామీ మేరకు అనాథ పిల్లల బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి మహాజన సోషలిస్ట్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్‌మాదిగ ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట ఎరసాని గోపాల్, నోముల పురుషోత్తం, అంబాల నవీన్, నాగిళ్ల స్వామి ఉన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ రూరల్ : రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను సాధించడంలో సీఎం కేఆర్ విఫలమయ్యారని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 30, 31న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల్లో వాటా, ఉద్యమ ఆకాంక్షల సాధనకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాంతాన్ని ఎడారిగా చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ప్రధాన కార్యదర్శి మారబోయిన శ్రీధర్, యాదయ్య, పులి పాపయ్య, దీరావత్ వీరానాయక్, నర్సి రెడ్డి, రామానుజం, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజేఎస్ నాయకులు

రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

చిట్యాల : మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, మండల కార్యదర్శి అర్రూరి శ్రీను డిమాండ్ చేశారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యాక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మెట్టు నర్సింహ, మెట్టు పరమేష్, కందుల అనిత, మెట్టు మల్లేష్, బాతరాజు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కట్టంగూర్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



నార్కట్‌పల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి హైస్కూల్‌లో 1975–76 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం నార్కట్‌పల్లి హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.రమణారెడ్డి, బి.రవీందర్‌రెడ్డి, బజార్, సింహాద్రి, హలీమ్, ఖాజాఖాన్, ఖాజా మొయినొద్దీన్, వసంత, జ్యోతి, నాగమణి, అంజమ్మ, శ్రీశైలం, బూర్గు దశరథ, బి. నర్సిరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, భిక్షం, యాదవరెడ్డి, పి.రోషాలు, నర్సింహ, భిక్షపతి, గోవర్దన్, యాదగిరిరెడ్డి, ఆర్.శేఖర్, రుద్రమ్మ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రలంలోని జెడ్పీహెచ్ఎస్‌లో చదివిన 1984–85 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 100 మంది మిత్రులు 38 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు తెచ్చుకుని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సత్కరించారు. మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, శేరి ఛత్రపతి, నోముల వెంకటేశ్వర్లు, చిత్తలూరి జానకిరాములు, వెంకటాచారి, యాదగిరి, సత్తయ్య, కోమటి మురళి, గోపాల్‌రెడ్డి, అంతటి వెంకన్న, తాటి శ్రీనివాస్, రామచంద్రయ్య తదితరులున్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



చిట్యాల : పూజా కార్యక్రమంలో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే చిరుమర్తి



కట్టంగూర్ : కల్యాణ మహోత్సవ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి చిట్యాలలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో గుత్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు వందల కోట్ల నిధులతో యాదాద్రి ఆలయాన్ని నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అయ్యప్పస్వామి ఆలయానికి తన వంతు సహకారాన్ని అందజేస్తానన్నారు. శబరిమల ఆలయ సహాయ అర్చకులు ఉన్నికృష్ణన్ నంబూద్రి, పట్టణ పురోహితులు దౌలతాబాద్ వాసుదేవశర్మలు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, గురుస్వాములు చంద రవీందర్, గంజి సుధాకర్, జడల చినమల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి నర్సిరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డికి పరామర్శ

పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వరకాంతం కిరణ్‌కుమార్‌రెడ్డి తల్లి విజయ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు ఆదివారం కిరణ్‌కుమార్‌రెడ్డిని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శించి బాధిత కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

28నుంచి శ్రీలక్ష్మీనారాయణస్వామి ఉత్సవాలు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్ కోరారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ నెల 28న మండపారాధన, గణపతి పూజ, రక్షాబంధనం, నవగ్రహ హోమం, 29న దుర్గాహోమం, నవగ్రహోమం, ఉత్సవ విగ్రహాల అభిషేకం, సామూహిక కుంకుమార్చన, 30న రుద్రహోమం, పూర్ణాహుతి, ఆంజనేయస్వామి అభిషేకం. ఆకుపూజ, స్వామివారి ఎదుర్కోలు ఊరేగింపు, ఫిబ్రవరి 1న లక్ష్మీనారాయణస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, వార్డు సభ్యులు మునుగోటి ఉత్తరయ్య, కోమటి నర్సింహ, మీలా వేణు, కోమటి నర్సింహ, పోగుల అంజయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం



నల్లగొండ రూరల్ : రెడ్డి కాలనీలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : బీఆర్ఎస్‌తో దేశం అభివృద్ధి చెందడం సాధ్యమని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని రెడ్డికాలనీలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి, పార్టీ జెండాను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు బీజేపీ రెడ్‌కార్పెట్ వేసిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సీఎం కేసీఆర్ నాయకత్వంలో నూతన భవనాలు నిర్మించి ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు.

రాములబండలో ...

రాములబండలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామ పంచాయతీ భవనానికి, సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ రూపాని జయమ్మ, ఎంపీటీసీ మల్లేష్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, చింత ఎల్లమ్మ, తవిటి కృష్ణ, దేప వెంకట్‌రెడ్డి, బకరం వెంకన్న, నాగయ్య, భాస్కర్‌యాదవ్, నర్సింహగౌడ్, రమేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్రీనాథ్‌గౌడ్, అరవింద్‌రెడ్డి, సైదులు, శ్రవణ్‌కుమార్, లక్ష్మారెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోదీ చేతకానితనంతో దేశమంతా చీకటి

నకిరేకల్ : ప్రధాని నరేంద్ర మోదీ చేతకానితనం వల్లే దేశమంతా చీకటి అలుముకుందని, రాబోయే రోజుల్లో కేసీఆర్‌తో దేశ రాజకీయాల్లో వెలుగులు వస్తాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి గెలిచిన 6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మట్టిపల్లి కవితావీరు, యువ నాయకుడు చిట్యాల అశోక్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఆదివారం నకిరేకల్‌లో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాల అమలును చూసి దేశమంతా తెలంగాణలాంటి పాలన తమ రాష్ట్రంలో కూడా కావాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతోందన్నారు. బీఆర్ఎస్ నకిరేకల్ మండల శాఖ అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత చింతల సోమన్న, మార్కెట్ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, సోమ యాదగిరి, పెండెం సదానందం, మురారిశెట్టి కృష్ణమూర్తి, కొండ శ్రీను, కందాల భిక్షంరెడ్డి, పల్లె విజయ్, రాచకొండ సునీల్, సామ శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం గణేశ్, దైద పరమేషం, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



శివన్నగూడలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకోసం పాటుపడతానన్నారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, సర్పంచ్‌లు మునుగాల సుధాకర్‌రావు, నల్లా యాదయ్య, లక్ష్మీప్రసన్నరవి, సబితాయాదగిరిరెడ్డి, వెంకటమ్మమధుకర్, ఎంపీటీసీలు సిలివేరు విష్ణు, సరితనగేష్, మమతగోపాల్, బంతిలాల్, బచ్చు రామకృష్ణ, చెరుకు లింగంగౌడ్, లపంగి నర్సింహ, పందుల రాములుగౌడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, వీఆర్ఏ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

నల్లగొండ రూరల్ : ప్రజలు భక్తిభావం పెంపొందించుకోవాలని బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. ఆదివారం కనగల్ మండలం చర్లగౌరారం గ్రామంలో గంగదేవమ్మ ఆలయాన్ని ఆయన ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతల ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మల్లయ్య, రామలింగయ్య, ఉపేందర్, శేఖర్, మహేష్, మురళి, నాగరాజు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడికి సన్మానం

మర్రిగూడ : మండలంలో బీజేపీ బలోపేతానికి కృషిచేస్తానని బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ అన్నారు. ఇటీవల బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికై న సందర్భంగా నాయకులు ఆదివారం మండల కేంద్రంలో రాందాసు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మామిడి పరుశురాంగౌడ్, చిట్యాల యాదగిరిరెడ్డి, వనపర్తి యాదయ్య, రాజేందర్‌నాయక్, అయిలి పెద్దయ్య, సిలివేరు వెంకటేష్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మేతరి శంకర్, ముత్యంరెడ్డి శ్రీరాములు, ఎలిమినేటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

నల్లగొండ : తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రైతు ఆత్మగౌరవ జెండా పండుగ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎన్జీ కాలేజీ చౌరస్తాలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాలుయాదవ్ మాట్లాడుతూ రైతుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి తెలంగాణ రాష్ట్రమంతా జెండా పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధాన్యానికి, పత్తికి మద్దతు ధర కల్పించాలని, ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు కిశోర్‌యాదవ్, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ప్రేమ్‌సాగర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి టేకుల మంజులారెడ్డి, జింకల యాదయ్యయాదవ్, శేషం శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, కవిత రెడ్డి, మల్లిక, నవీన్, శ్యామల, ఊర్మిలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ సమితి మాజీ అధ్యక్షుడికి నివాళి

శాలిగౌరారం : కమ్యూనిస్టు పార్టీ కురువృద్ధుడు, నకిరేకల్ సమితి మాజీ అధ్యక్షుడు పనికెర లింగయ్య ప్రజల కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరిచిపోలేనివని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. ఇటీవల మృతిచెందిన పనికెర లింగయ్య కుటుంబాన్ని మండలంలోని గురుజాల గ్రామంలో ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాడ రమేశ్‌చందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చాడ సురేశ్‌రెడ్డి, చామల సుదర్శన్‌రెడ్డి, సీపీఎం నాయకులు సిరుపంగి రాములు పాల్గొన్నారు.

క్రీడలతో గుర్తింపు లభిస్తుంది



బహుమతులు అందజేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం : క్రీడలతో క్రీడాకారులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలరాయునిగూడెంలో సంక్రాతి పండుగ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. తిరుమలరాయునిగూడెం, శాలిగౌరారం సర్పంచ్‌లు గౌర వీరయ్య, బట్ట హరిత, ఎంపీటీసీ జోగు సైదమ్మ, ఉప సర్పంచ్‌లు గోదల సురేశ్‌రెడ్డి, పడాల లింగమ్మ వెంకన్న, నాయకులు వడ్లకొండ భిక్షం, కూరం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ : గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో వట్టిపల్లి హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముత్తమ్మ, మంజుల, గిరి, అలివేలు, వెంకటయ్య, ముత్తయ్య, కటికల భారతమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.